# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక






సంపుటి :12 సంచిక :321 శుక్రవారం 24-7-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/




# యువత సంక్షేమం, భవిష్యత్తే ప్రథమం

- లీకేజీ కేసుల వేగవంతం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు
- తక్షణ విచారణ చేపడుతాయి
- దోషులకు కఠిన శిక్షలు పడేలా చేస్తాయి
- ప్రధాని మోదీ ట్వీట్లో వెల్లడి
- కేంద్రంపై విపక్షాల విమర్శల దాడి
- అక్రమార్కులను కేంద్రం కాపాడుతోంది : రాహుల్
- మోదీ పాలన విద్య వ్యవస్థ క్షీణించింది : ఖర్గే

**న్యూఢిల్లీ, 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ వ్యవహారం దుమారం రేపుతోంది. యువతలో కేంద్రంపై కోపం ఉప్పెనలా దూసుకువస్తోంది. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ పెరుగుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవహారంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్స్టా పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ కేసులపై వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ వేదిక ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. దేశ యువత భవిష్యత్తు, వారి సంక్షేమమే కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటం, పరీక్షల వ్యవస్థలోని పారదర్శకతను రక్షించడం కోసం చేపడుతున్న వరుస చర్యలలో ఇది కూడా ఒక భాగమని

-మిగతా 2 లో



## ఎల్-నినోపై ప్రణాళిక సిద్ధం

- జిల్లా వారీగా వచ్చిన సూచనలతో సమగ్ర కార్యచరణ ప్రణాళిక సిద్ధం
- ముఖ్యమంత్రికి అందజేస్తాం
- వచ్చే నెలలోనూ ఎల్-నినో ప్రభావం కొనసాగుతుంది
- రైతులు వరి సాగుపై పునరాలోచించాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్లో చర్చించిన విధంగా ఉమ్మడి జిల్లాల వారీగా ఎల్-నినో కంటింజెన్సీ ప్రణాళికపై ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక పరిశీలకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని ఆయా జిల్లాల భూస్థితులకు అనుగుణంగా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఆ సూచనలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి రాష్ట్రస్థాయి కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రికి

-మిగతా 2 లో

# రాష్ట్రంలో 70 శాతం ఎస్ఐఆర్ పూర్తి

## ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉంది

- అలా జరగకుండా ఉండేలా బిఎల్వోలు చూడాలి
- ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయి
- గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయితీ నిరూపించుకోవాలి
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదు
- ఆ పార్టీ అవయవదానంతోనే బీజేపీకి అధికారం
- మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బిఎల్వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. మీడియాలో సీఎం చిట్ చాట్ నిర్వహించారు. తనకు రెండు చోట్ల ఓటు ఉన్నట్లు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై రేవంత్రెడ్డి స్పందించారు. నాకు రెండు ఓట్లు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు.. దానిపై ఫిర్యాదు ఇవ్వమనండి. తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తా, కలెక్టర్కు దరఖాస్తు చేసి నా ఓటును బదిలీ చేయించుకున్నా. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

-మిగతా 2 లో



## నేడు దేశవ్యాప్త ఆందోళన

- విద్యార్థులపై పోలీసుల దమనకాండకు నిరసనగా సీజేపీ పిలుపు
- చర్చల కోసం కేంద్రం మరోసారి ఆహ్వానం
- తటస్థ వేదికపై చర్చించమని ఆహ్వానం తిరస్కరించిన సీజేపీ

2

## జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే



- సరిహద్దు ఉగ్రవాదంపై ఐరాసలో దాయాదికి కౌంటర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని విదేశాంగ విధానంగా పాక్ వాడుతోందని ఎద్దేవా
- సింధూ జలాల ఒప్పందంపై తమ వైఖరి మారదని వెల్లడి

2

## అమెరికా పాస్‌పోర్ట్...వెరీ పూర్ !

- విలువ కోల్పోతున్న ప్రయాణ పత్రాలు
- తాజా ర్యాంకింగ్స్‌లో పదో స్థానానికి పరిమితం

2






## స్తంభించిన పార్లమెంట్

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన
- వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరు
- విద్యార్థులు ఒంటరివారు కాదు.. మేం వాళ్లతో ఉన్నాం
- గాంధీ స్మృతికేంద్రం వద్ద నివాళులర్పించిన ఇండి కూటమి నేతలు

2

## పరువు నష్టం దావా వేస్తా

- 48 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని సీఎంకు డిమాండ్
- లేకపోతే సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావా : కేటీఆర్
- గ్లోబేరినా టెక్నాలజీస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేశారని రేవంత్‌పై ఆగ్రహం
- తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే దురుద్దేశపూర్వక వ్యాఖ్యలని విమర్శ
- సీఎంకు లీగల్ నోటీసులు పంపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- రాజ్యాంగ పదవిలో ఉండి నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్య
- గ్లోబేరినా తన బినామీ సంస్థ కాదని కేటీఆర్ ఖండన

**హైదరాబాద్ 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
గ్లోబేరినా టెక్నాలజీస్ అంశంలో తనపై చేసిన అసత్య ఆరోపణలకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి 48 గంటల్లోగా బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం సీఎంకు ఆయన లీగల్ నోటీసులు పంపించారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా సీఎం తనపై మీడియాలో

-మిగతా 2 లో



## ప్రశ్నించే గొంతులను అరెస్టు చేస్తారా?

- బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం
- బీజేపీ ప్రభుత్వానికి దూరమవుతున్న యువత
- దేశానికి ప్రత్యామ్నాయ నాయకునిగా అవతరిస్తున్న రాహుల్ గాంధీ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
దేశ రాజకీయాలు నేడు ఒక కీలక మలుపు తిరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో, వారి సమస్యలకు పరిష్కారాలు చూపడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, వరుసగా జరుగుతున్న పరీక్షల పేపర్ లీకులు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి, అవకాశాల కొరత... ఇవన్నీ దేశ యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. ఈ పరిస్థితిలో యువతలో బీజేపీ ప్రభుత్వానికి పెరుగుతున్న దూరం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోంది. యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా

-మిగతా 2 లో



## యువత సంక్షేమం, భవిష్యత్తే ప్రథమం

(మొదటి తరువాయి)

మోదీ అన్నారు. పేపర్ లీకేజీలు పాల్పడి దేశ యువత భవిష్యత్తుతో చెలగాటమాడే వారిని ఏమాత్రం వదిలిపెట్టేది లేదు అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి లీకేజీలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో తక్షణ విచారణ చేపట్టి.. దోషులకు కఠిన శిక్షలు పడేలా చేస్తామని ఆయన తెలిపారు. దేశ సంక్షేమం, భవిష్యత్తు తమ ప్రథమ ప్రాధాన్యత అని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. యువత సంక్షేమం, భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరొకటి లేదని పేర్కొన్నారు. అయితే ప్రధాని మోదీ చేసిన ట్వీట్పై కాంగ్రెస్ జనతా పార్టీ స్పందించింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి తీరాల్సిందేనని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష పార్టీలు సైతం తీవ్రంగా స్పందించాయి.

నాశనం చేసింది మోదీ : రాహుల్

నీట్ పేపర్ లీక్ వ్యవహారం, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడిని తీవ్రతరం చేశాయి. మన విద్యావ్యవస్థను నాశనం చేయడంతో పాటు, ఆ అక్రమాలకు కారణమైన వారిని ప్రభుత్వమే కాపాడుతోందని ప్రతిపక్ష నేతలు ప్రధాని మోదీని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువత భవిష్యత్తును అత్యంతదారుణంగా దెబ్బతీసింది కేంద్రమేనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పక్షాన మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందుంచారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, జరిగిన పరిణామాలకు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆయన పదవి నుండి తొలగించడం, విద్యార్థులకు క్షమాపణ చెప్పడం, విద్యార్థులపై హింసకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవడం అనేవి విద్యార్థుల డిమాండ్లు అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రస్తావించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకూడా స్పందించారు. మోదీ పాలనలో విద్యా వ్యవస్థ క్షీణించిందని విమర్శించారు. అలాగే, శాంతియుతంగా నిరసన చేస్తున్న యువతపై లాఠీచార్జ్ చేసిందని, వారి పట్ల నిర్దాక్షిణ్యంగా క్రూరంగా ప్రవర్తించిందని దుయ్యబట్టారు. ఒక్కసారి ఏసీ గదుల నుంచి బయటకు వచ్చి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీధుల్లో రక్తం చిందించిన యువతి యువకులు కళ్లలోకి చూడండి అని వ్యాఖ్యానించారు. యువత కేవలం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తొలగించడం, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కోరుకుంటున్నారని చెప్పారు. విద్యార్థి వ్యవస్థను ఆర్ఎస్ఎస్ తమ ఆధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. అలాగే దేశంలో నిరుద్యోగం ఆకాశాన్నంటుతోందని అన్నారు. కాంట్రాక్టు పద్ధతి పరాకాష్టకు చేరిందని ధ్వజమెత్తారు.

## రాష్ట్రంలో 70 శాతం ఎస్ఐఆర్ పూర్తి

(మొదటి తరువాయి)

హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది.
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయితీ నిరూపించుకోవాలి. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదు? భాజపా నేతల మధ్య అంతర్గత కొట్లాటలు జరుగుతున్నాయి. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫామ్హౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్లోనే కేటీఆర్ ధర్నా చేస్తున్నారంటున్నారు.” అని రేవంత్ వ్యాఖ్యానించారు.

## జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే

- సరిహద్దు ఉగ్రవాదంపై ఐరాసలో దాయాదికి కౌంటర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని విదేశాంగ విధానంగా పాక్ వాడుతోందని ఎద్దేవా
- సింధూ జలాల ఒప్పందంపై తమ వైఖరి మారదని వెల్లడి



**న్యూఢిల్లీ**

ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్తాన్‌ను మరోసారి భారత్ చురకలంటించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని దాయాది దేశం విదేశాంగ విధానంగా ఉపయోగిస్తోందని మండిపడింది. జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని, ఎప్పటికీ భారత్ నుంచి విడదీయరాని భూభాగంగా ఉంటుందని పేర్కొంది. సింధూ జలాల ఒప్పందంపై భారత్ వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధాన సాధనంగా పాక్ నిత్యం ఉపయోగిస్తున్నప్పుడు పరస్పర విశ్వాసం, సద్భావనల ఆధారంగా సహకారాన్ని ఆశించలేమని తేల్చిచెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండిలిలో నిర్వహించిన ఉన్నత స్థాయి బహిరంగ చర్చలో ఈ మేరకు ఐరాసలో శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వ్యాఖ్యానించారు.

ఐరాస వేదికగా పాక్ కు చురకలు

ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ ప్రసంగిస్తూ భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా భారత్ నీటిని ఆయుధంగా వాడుకుంటోందని అన్నారు. ఈ చర్య చట్టవిరుద్ధమని విమర్శించారు. ఈ ఒప్పందం నిలిపివేత 24 కోట్లకుపైగా పాకిస్తాన్ పౌరుల జీవనోపాధికి ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ కౌంటర్ ఇచ్చారు. అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై వేళ్లు చూపుతూ నిరాధార ఆరోపణలు చేయడం మానేసి, పాక్ ముందుగా తమ దేశంలోని సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

‘పరస్పర విశ్వాసంతో రెండు దేశాల మధ్య సహకారం సాధ్యం’

“జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అది దేశంలో విడదీయరాని భూభాగంగా ఉంది. ఎప్పటికీ అలాగే ఉంటుంది. ఇది రాజ్యాంగపరమైన, చట్టపరమైన వాస్తవం. జమ్మూకశ్మీర్ విషయంలో మిగిలి ఉన్న ఏకైక సమస్య పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) మాత్రమే. దీనిని పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. సింధూ జలాల ఒప్పందంపై భారత్ వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ తమ విదేశాంగ విధానంగా ఉపయోగిస్తోంది. పరస్పర విశ్వాసం, సత్సంకల్పంతోనే రెండు దేశాల మధ్య సహకారం సాధ్యం అవుతుంది” అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు.

### ప్రశ్నించే గొంతులను
## అరెస్టు చేస్తారా?

(మొదటి తరువాయి)

ఆందోళన చేపడితే, వారి ఆవేదనను వినాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో, బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలనకు పూర్తిగా విరుద్ధం. ఇలాంటి క్లిష్ట సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యువతకు అండగా నిలుస్తూ అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను తన సమస్యలుగా భావించి వారి తరపున నిర్భయంగా గళమెత్తడం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు రాడిపదని పోరాటం చేయడం ఆయన నాయకత్వంలోని గొప్పతనం. రాహుల్ గాంధీ రాజకీయాలు ద్వేషం, విభజనలపై కాదు; ప్రేమ, న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలపై ఆధారపడి ఉన్నాయి. అందుకే దేశ యువత, మేధావులు, మధ్యతరగతి, సామాన్య ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. నేడు ఆయన కేవలం ప్రతిపక్ష నాయకుడిగానే కాకుండా, దేశానికి ప్రత్యామ్నాయ నాయకునిగా అవతరిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల లక్ష్యం. దేశ యువతకు మా పిలుపు ఒక్కటే. భయపడవద్దు. మీ హక్కుల కోసం, మీ భవిష్యత్తు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు సాగండి. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వంతో దేశానికి ఒక కొత్త దిశ, కొత్త ఆశ, కొత్త రాజకీయ సంస్కృతి లభిస్తుందనే విశ్వాసం రోజురోజుకూ బలపడుతోంది. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. ఆ యువత ఆకాంక్షలకు ప్రతిబింబంగా, ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి నాయకత్వం వహించే ప్రత్యామ్నాయ నాయకునిగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారు. ఈ మార్పును దేశ ప్రజలు హర్షిస్తున్నారని, రానున్న రోజుల్లో ఈ విశ్వాసం మరింత బలపడుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎల్-నినోపై ప్రణాళిక సిద్ధం

(మొదటి తరువాయి)

అందజేయనున్నట్లు వెల్లడించారు. గురువారం సచివాలయంలో జిల్లాల వారీగా వచ్చిన సూచనలు, ప్రస్తుత ఎల్-నినో పరిస్థితులు, రానున్న నెలలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఎక్స్-అఫీషియో కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, సహకార సంఘాల కమిషనర్ రాహుల్ రాజ్, హార్టికల్చర్ ఎండీ యాస్మిన్ బాషా, టి జి ఎన్ ఎండీ శాంతి వరుణ్ రెడ్డి, భారత వాతావరణ శాఖ, ఐక్రిశాట్, క్రిడా, ఐఐఎంఆర్, ఎస్.ఎల్.బి.సి, నాబార్డ్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ తదితర సంస్థల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం వచ్చే నెలలో కూడా ఎల్-నినో పరిస్థితులు కొనసాగుతున్నాయని, సెప్టెంబర్ నాటికి దాని తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, డిసెంబర్ నాటికి తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ తో పాటు రబీ సీజన్ పై కూడా దీని ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిన విధంగానే ప్రతి మండలానికి, ప్రతి గ్రామానికి కూడా ప్రత్యేక అధికారులను నియమించే అంశంపై కలెక్టర్లతో చర్చించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ కు మంత్రి సూచించారు. ఈ అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయిలో రైతులతో ఎల్-నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలు, నీటి లభ్యత, ప్రభుత్వ సూచనలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం 58 వేల కోట్ల రుణాన్ను లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటి వరకు 20 వేల కోట్ల రైతులకు రుణాలుగా అందించామని బ్యాంకు అధికారులు తెలిపారు. రైతులకు ఇచ్చే పంట రుణాలను పెంచాలని బ్యాంకులకు మంత్రి సూచించారు. మైక్రో ఇరిగేషన్ కింద రైతులకు మరింత రుణ సహాయం అందించాలని నాబార్డును కోరారు. ఎన్.బి.ఎం కింద నాబార్డు అందించే 498 కోట్లను తెచ్చుకునేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కి అందించాలని ఉద్యానశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో రైతులకు అవసరమైన డ్రిప్, స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అందించే రుణాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. డ్రిప్ పరికరాలు, ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, అవసరమైతే రైతు వేదికలను విత్తనాల పంపిణీ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు. అవసరమైతే నేషనల్ సీడ్ కార్పొరేషన్ నుంచి విత్తనాలు తెప్పించాలని, ఆ సంస్థ విత్తనాలపై 50 శాతం వరకు సబ్సిడీ అందించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇంచార్జి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించమని తెలిపారు. జిల్లాల వారీగా వచ్చిన సూచనలన్నింటినీ సమగ్రపరిచి రాష్ట్ర స్థాయి ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు చెప్పారు.

## నేడు దేశవ్యాప్త ఆందోళన

**-విద్యార్థులపై పోలీసుల దమనకాండకు నిరసనగా సీజేపీ పిలుపు**
**-చర్చల కోసం కేంద్రం మరోసారి ఆహ్వానం**
**-తటస్థ వేదికపై చర్చించమని ఆహ్వానం తిరస్కరించిన సీజేపీ**



**న్యూఢిల్లీ బ్యూరో**

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రాచ్ జనతా పార్టీ (సీజేపీ) నేడు దేశవ్యాప్తంగా శాంతియుత నిరసన చేపట్టాలని పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక్క రోజు ఒక్క నిరసన చేపట్టాలని, ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దమనకాండకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించింది. విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, ఇతర సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని, అనుమతులు, ఇతర సదుపాయాలు సమకూర్చాలని వీఐపీ పిలుపునిచ్చింది. అందరూ ఒకచోట చేరి, జిల్లాలో నిరసనకు పేరున్న చోటుకు చేరి విద్యార్థుల డిమాండ్లను బహిరంగంగా గట్టిగా చదివి వినిపించాలని కోరింది. పోలీసుల లాఠీ చార్జ్ దెబ్బలు తిన్న విద్యార్థులకు సంఘీభావంగా నిలవాలని విజ్ఞప్తి చేసింది. 20న పార్లమెంటు చలో చేపట్టిన విద్యార్థులు, సీజేపీ మద్దతుదారులపై పోలీసులు, అల్లర్ల నిరోధక బలగాలు తీవ్రంగా విరుచుకుపడ్డాయి. లాఠీచార్జ్, టీయర్ గ్యాస్, వాటర్ కెనాన్‌తో విరుచుకుపడగా వేలాది మంది నిరసనకారులు గాయపడ్డారు. ఈ ఘర్షణలో పలువురు పోలీసు అధికారులకూ గాయాలయ్యాయి.

నేటి మధ్యాహ్నం కేంద్రమంత్రులతో సీజేపీ ప్రతినిధుల భేటీ!

కేంద్రమంత్రులు జితేంద్ర సింగ్, జేపీ నడ్డా మరోసారి విద్యార్థులను చర్చల కోసం ఆహ్వానించారు. ఎప్పుడైనా, ఎంతసేపైనా సరే చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని జితేంద్ర సింగ్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం తరపున జేపీ నడ్డా, తాను మాట్లాడతామని తెలిపారు. జేపీ నడ్డా నివాసం లేదా ఆయన కార్యాలయంలో చర్చించడానికి రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు తాము నాలుగు ప్రతిపాదనలు ఇప్పటికి పంపామని, వాటిపై చర్చించడానికి రావాలని కోరారు. చర్చ జరిగితే పరిష్కారానికి ముందుకు పడుతుంది అని సూచించారు. ఢిల్లీ పోలీసుల ద్వారా ఆ ప్రతిపాదనలు, శాంతి చర్చల ఆహ్వానం జంతర్ మంతర్ వద్ద నిరసన చేస్తున్న యువత, సీజేపీ ప్రతినిధులు అందుకుంది. మొన్న కూడా చర్చలకు కేంద్రం ఆహ్వానించగా.. తటస్థ వేదికపై చర్చిస్తామని సీజేపీ ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. నిన్న కూడా సీజేపీ కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించింది. తాము చర్చించడానికి సిద్ధమేనని, కానీ, వేదిక తటస్థమైనది కావాలని తెలిపింది. కేంద్రమంత్రి జేపీ నడ్డా నివాసం లేదా ఆయన కార్యాలయంలో చర్చించడానికి తాము అంగీకరించబోమని, తటస్థ వేదికను ఎన్నుకుని అక్కడ చర్చించాలని డిమాండ్ చేసింది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నడుమ చర్చ్ బాగుంటుందని, ఈ ప్రజాకోర్టులోనే చర్చను తాము కోరుకుంటున్నామని వివరించింది. అయితే, ఇక్కడకి రావడానికి కేంద్ర మంత్రులు భయపడితే తటస్థ వేదికను ఎన్నుకోవాలని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా పేర్కొన్నారు. ఇదే విద్యార్థుల డిమాండ్ అని స్పష్టం చేశారు. కాగా, నేడు మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో కేంద్రమంత్రులు జితేంద్ర సింగ్, ధర్మేంద్ర ప్రధాన్‌తో సీజేపీ ప్రతినిధులు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అయితే, వేదిక ఇంకా ఖరారు కాలేదు. జేపీ నడ్డా నివాసంలో భేటీ కాబోమని, తటస్థ వేదికపై కేంద్రమంత్రులతో సమావేశం కావడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ పేర్కొన్నారు.

ప్రధాని కూడా రాజీనామా చేయాల్సి వస్తుంది

సీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజిత్ దీప్ నిన్న మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జంతర్ మంతర్ వద్ద నిరసన చేస్తున్న తమ మద్దతుదారులు, విద్యార్థులపై పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, ట్రక్కుల్లో రాళ్లు తెచ్చి వారిపై విసిరేస్తున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన చేస్తున్నవారిపై దాడి చేస్తే ఆ పోలీసు అధికారులను కోర్టులకు ఈడ్చుతామని హెచ్చరించారు. అదే విధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించారు. ‘మోడీగారు.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా స్వీకరించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. లేదంటే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వరకే ఈ అంశం పరిమితం కాదు, మీరు రాజీనామా చేయాలనేకా కూడా రావచ్చు. దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల కంటే ఆ అసమర్థ విద్యా శాఖ మంత్రే మీకు ముఖ్యమా? గుర్తుపెట్టుకోండి అలా చేస్తే ఇక్కడకున్నవారంతా మీకు ఎన్నికల్లో ఓటేయరు’ అని పేర్కొన్నారు.

ఖాలిస్తానీల 10 కోట్ల ఆఫర్!

జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనకు ఖాలిస్తానీలు ఆర్థిక సాయం ప్రకటించారు. సీజేపీ నిరసన ఆగస్టు 15 వరకు కొనసాగితే ఆర్థిక సాయం అందిస్తామని నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) ఖాలిస్తానీ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు ఎస్ఎఫ్‌జే చీఫ్ గుర్‌పత్వంత్ సింగ్ పన్నూన్ వీడియో సందేశం విడుదల చేశారు. ‘కేంద్ర ప్రభుత్వంతో సీజేపీ ఎలాంటి చర్యలు జరపకూడదు. స్వాతంత్ర్య దినోత్సవం వరకు నిరసన కొనసాగించాలి. ఈ రెండు కొండన్లకు ఒప్పుకుంటే మిలియన్ డాలర్లు (సుమారు రూ. 10 కోట్లు) నిధులు సీజేపీకి అందిస్తాం’ అని పన్నూన్ వెల్లడించారు. ఈ ప్రకటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## స్తంభించిన పార్లమెంట్

**కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**
**ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన**
**వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరు**
**విద్యార్థులు ఒంటరివారు కాదు.. మేం వాళ్లతో ఉన్నాం**
**గాంధీ స్మృతికేంద్రం వద్ద నివాళులర్పించిన ఇండి కూటమి నేతలు**



**న్యూఢిల్లీ బ్యూరో**

దేశంలో కుప్పకూలిన విద్యా వ్యవస్థకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంట్ స్తంభించింది. గురువారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోళం నెలకొంది. దీంతో ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. అయితే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. దీంతో సభను రెండు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. దీంతో సభను తొమ్మిది నిమిషాల్లోనే మధ్యాహ్నం రెండు గంటలకు ప్యానెల్ స్పీకర్ దిలీప్ సైకియా వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి నెలకొంది. దీంతో సభను మూడు నిమిషాల్లో ప్యానెల్ స్పీకర్ సైకియా నేటికి వాయిదా వేశారు. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. రాజ్యసభలో కూడా ప్రతిపక్షాలు విద్యార్థులపై అణచివేత, లాఠీచార్జ్ అంశంపై చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మె న్ సిపి రాధాకృష్ణన్ అందుకు అంగీకరించలేదు. గందరగోళ నేపథ్యంలో సభను ఏడు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 గంటలకు వరకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను రెండు నిమిషాల్లోనే మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళనతో 39 సెకెన్లలోనే సభను డిప్యూటీ చైర్మె న్ హరివంశ్ నారాయణ్ సింగ్ మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేశారు అనంతరం ప్రారంభమైన సభలో రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. అధికార, ప్రతిపక్షాల నిరసనల మధ్య సభను ఒక్క నిమిషంలోనే నేటికి వాయిదా వేశారు.

ప్రధాని మోడీకి కౌంటర్

అయితే ప్రధాని మోడీ ట్వీట్‌పై లోకసభ ప్రతిపక్ష నేత సీజేపీ గట్టి కౌంటర్ ఇచ్చాయి. విద్యార్థుల జీవితాలను దెబ్బ తీసింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆరోపించాయి. ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్‌పై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నేరానికి పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరోవైపు సీజేపీ కూడా మోడీ ప్రకటనపై దీటుగా స్పందించింది. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలని పేర్కొంది. విద్యార్థులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తమ డిమాండ్స్ నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది.

## అమెరికా పాస్‌పోర్ట్...వెరీ పూర్ !

**విలువ కోల్పోతున్న ప్రయాణ పత్రాలు**
**తాజా ర్యాంకింగ్స్‌లో పదో స్థానానికి పరిమితం**

**వాషింగ్టన్**



2006లో అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచానికి ఓ అత్యున్నత టిక్కెట్‌గా ఉండేది. కానీ ఆ తర్వాత గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇప్పుడు అమెరికా ప్రయాణ పత్రాలకు పెద్దగా విలువ లేకుండా పోయింది. ప్రయాణ స్వేచ్ఛకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో అమెరికా బాగా వెనుకబడిపోయింది. వీసా లేకుండా లేదా వీసా ‘ఆన్’ డిమాండ్ పైన సందర్శించగలిగిన ప్రదేశాల సంఖ్య ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ సూచిక విడుదల చేసిన తన 20వ వార్షికోత్సవ నివేదిక ప్రకారం ఇప్పుడు అమెరికా పదో స్థానంలో ఉంది. హెన్లీ తన ర్యాంకింగ్స్‌లో ఒకే స్కోరు పొందిన దేశాలన్నింటికీ ఒకే స్థానాన్ని ఇస్తుంది. దీనిని బట్టి చూస్తే అమెరికా కంటే 36 దేశాలు ముందంజలో ఉన్నాయి. డెన్మార్క్, ఫిన్లండ్ దేశాలు నాలుగో స్థానంలో నిలిచాయి.

## పరువు నష్టం దావా వేస్తా

(మొదటి తరువాయి)



తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్లోబేరినా సంస్థతో తనకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు లేదా యాజమాన్య హక్కులు లేవని స్పష్టం చేశారు. అది తన బినామీ కంపెనీ అని, దానికి తాను సీబీఎస్ఈ కాంట్రాక్టులు ఇప్పించానంటూ రేవంత్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉండి ఇలా బాధ్యతారహితంగా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. సీఎం రాజకీయ లబ్ది కోసం తన ప్రతిష్టను దెబ్బతీసేలా దురుద్దేశపూర్వకంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని విమర్శించారు.

## నాగపూర్‌లో స్వైన్‌ఫ్లూ కలకలం




**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** నాగపూర్‌లో స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. జూలైలో 15 కేసులు నమోదు కాగా, ఒకరు మరణించారని నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది. ఈ ఏడాదిలో అక్కడ 25 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదయ్యాయి. ఒక్క జూలైలోనే 15 కేసులు బయటపడ్డాయి. స్వైన్‌ఫ్లూ కేసులు పెరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్య శాఖ అన్ని జిల్లాల్లోని అన్ని డివిజన్లలో శ్వాసకోశతో ఇబ్బందిపడేవారిపై దృష్టిసారించారు. ఇందుకు ప్రతిరోజూ హాస్పిటల్స్‌కు వచ్చే రోగులను నిశితంగా పరిశీలిస్తున్నారు. అవసరమైన మందులను తగినంతగా సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వైన్‌ఫ్లూ మరణంపై క్లినికల్ ఆడిట్ ను పరిశీలించాలని ఆరోగ్య కేంద్రాలకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జలుబు, విపరీతమైన దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేశారు. స్వైన్‌ఫ్లూ ఇన్‌ఫ్లూయెంజా A(H1N1) వైరస్ వల్ల సోకుతుంది. ఇది గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంది. జలుబు, తీవ్ర జ్వరం, గొంతు, ఒళ్లు నొప్పులు, నీరసం, తొలనొప్పి వంటివి ఈ వ్యాధి లక్షణాలు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.


## సీజేపీకి మద్దతు తెలిపే వీడియోలను తొలగించాలి




**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన ధర్నా, చేపడుతున్న దీక్షలకు సంబంధించిన వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ నుంచి తొలగించాలని ఐఐటీ మద్రాస్ తన విద్యార్థులకు కోరింది. విద్యార్థులు, ప్రజలు, విపక్షాలు సీజేపీకి మద్దతుగా దేశవ్యాప్తంగా ర్యాలీలు, బ్యానర్ల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐఐటీ మద్రాస్ విద్యార్థులు అలాంటివి వీడియోలను సీజేపీగా మద్దతుగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయకూడదని, చేసిన వాటిని డిలీట్ చేయాలని కాలేజీ డీన్ తమను కోరారని ఓ విద్యార్థి వెల్లడించారు. తమన ఫ్యాకల్టీ అడ్వైజర్‌లను కూడా పిలిపించి విద్యార్థులకు తెలపాలని సూచించారు. జంతర్ మంతర్ నిరసనలకు, వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు సంఘీభావంగా విద్యార్థులు పట్టుకున్న బ్యానర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీన్ని ఐఐటీ మద్రాస్ సుమోటోగా తీసుకుంది. అయితే సామాజిక ఉద్యమాలు యువతను మానసికంగా ఆకర్షించి ఆందోళనకు గురిచేస్తాయని, ఈ ప్రభావం వారి చదువుపై పడుతుందని ఐఐటీ యాజమాన్యం తెలిపిందని తెలిపారు.

## ఇరాన్ వార్ వల్ల 26 వేల విమానాలకు అంతరాయం..

**- పార్లమెంట్‌లో కేంద్రం ప్రకటన**



**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** పశ్చిమాసియా సంక్షోభం వల్ల భారతీయ అంతర్జాతీయ వైమానిక రంగానికి భారీ నష్టం వాటిల్లింది. ఇరాన్ వార్ వల్ల భారతీయ వైమానిక సంస్థలకు చెందిన సుమారు 26 వేల విమాన ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. దీని వల్ల ఊహించని రీతిలో ఆదాయం నష్టపోయినట్లు పార్లమెంట్ లో ప్రభుత్వం పేర్కొన్నది. జూలై 20వ తేదీ నాటికి దాదాపు 26 వేల విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు ప్రభుత్వం చెప్పింది. విమానాల దారిమళ్లింపు వల్ల నష్టం మరింత పెరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది. లోక్‌సభ ఎంపీ ఆంటో ఆంటోనీ వేసిన ప్రశ్నకు పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురలీధర్ మోహల్ సమాధానం ఇచ్చారు. విమానాలపై ఆంక్షల వల్ల ఎక్కువ శాతం విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని, కొన్నింటిని దారిమళ్లించారని, కొన్ని విమానాశ్రయాల్లో ఆలస్యం జరిగినట్లు మంత్రి పేర్కొన్నారు. అయితే ఏ విమాన సంస్థకు, ఏ విమానాశ్రయానికి ఎంత నష్టం వచ్చిందో ప్రభుత్వం చెప్పలేదు. విమానశాఖపై ఇరాన్ యుద్ధం ప్రభావం పడకుండా ఉండేందుకు .. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ కోసం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు సుమారు 10వేల కోట్ల బడ్జెట్‌ను మద్దతుగా అందజేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది.

## కేంద్రం హామీతో దీక్ష విరమణ



**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** నీట్ పేపర్ లీక్ ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో 26 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న వాంగ్‌చుక్ గురువారం అర్ధరాత్రి దీక్ష విరమించారు. కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, జేపీ నడ్డాలతో జరిగిన చర్చల్లో పలు డిమాండ్లకు మోదీ సర్కార్ సమ్మతించటం వల్లే ఆయన దీక్షను విరమించారు. మరోవైపు శుక్రవారం క్యాబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకుంటామంటూ ప్రధాని మోదీ అర్ధరాత్రి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. జంతర్‌మంతర్ వేదికగా వాంగ్‌చుక్ ప్రారంభించిన దీక్షకు దేశవ్యాప్తంగా మద్దతు లభించింది. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించటంతో కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం దవాఖానకు తరలించారు. అప్పట్నుంచి దవాఖానలోనే ఆయన దీక్ష కొనసాగుతుంది.

# హిట్లర్ పుట్టిన ఇంటిని పోలీస్‌స్టేషన్‌గా మార్చిన ఆస్ట్రియా సర్కారు..!

**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** జర్మన్ నియంత, లక్షలాది మంది మరణానికి కారణమైన అడాల్ఫ్ హిట్లర్ పుట్టిన ఇంటిని ఆస్ట్రియా ప్రభుత్వం పోలీస్ స్టేషన్ గా మార్చింది. నయా-నాజీలకు, తీవ్రవాద భావజాలం ఉన్నవారికి ఈ భవనం ఒక పుణ్యక్షేత్రంగా మారకుండా నిరోధించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంపాటు కొనసాగిన వివాదాలకు ముగింపు పలుకుతూ పునరుద్ధరించిన ఈ భవనాన్ని జూలై 22న అధికారికంగా ప్రారంభించారు. ఆస్ట్రియాలోని బ్రానో అమ్ ఇన్ పట్టణంలో జర్మనీ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఇంట్లో హిట్లర్ 1889 లో జన్మించాడు. అయితే అతను ఇక్కడ కొద్ది కాలం మాత్రమే నివసించాడు. నాజీల పాలనలో ఈ భవనాన్ని ఒక స్మారక చిహ్నంగా, ఆర్ట్ మ్యూజియంగా మార్చారు. నాజీల పతనం తర్వాత ఈ భవనం నయా-నాజీలకు ఆకర్షణ కేంద్రంగా మారింది. ఏటా హిట్లర్ పుట్టినరోజున ఇక్కడికి వచ్చి నివాళులర్పించడం వివాదాలకు దారితీసింది. ఈ




సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆస్ట్రియా ప్రభుత్వం 2017లో ఈ భవనాన్ని చట్టపరంగా బలవంతంగా స్వాధీనం చేసుకుంది. అనంతరం సుమారు 20 మిలియన్ యూరోలకుపైగా భారీ వ్యయంతో దీనిని పునరుద్ధరించి పోలీస్ స్టేషన్‌గా మార్చింది. భవనం ముందు ఇప్పుడు కేవలం 'పోలీస్' అనే బోర్డు మాత్రమే కనిపిస్తుంది. హిట్లర్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. అయితే భవనం బయట గతంలోనే ఏర్పాటు చేసిన 'మరోసారి ఫాసిజం వద్దు' అని రాసి ఉన్న స్మారక శిలను మాత్రం అలాగే ఉంచారు. ప్రభుత్వ నిర్ణయంపై స్థానిక అధికారులు, ప్రజల నుంచి ఎక్కువగా మద్దతు లభిస్తోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో వివాదాలు సమసిపోతాయని ప్రశాంతత నెలకొంటుందని వారు ఆశిస్తున్నారు. అయితే ఈ నిర్ణయంపై విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. హోలోకాస్ట్ బాధితుల సంఘమైన 'మౌతాసెన్ కమిటీ' వంటి సంస్థలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. చరిత్రను గుర్తుచేసుకుని, భవిష్యత్ తరాలకు దాని తీవ్రతను తెలియజేయడానికి బదులుగా దానిని పూర్తిగా మరుగునపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు బదులుగా ఈ భవనాన్ని ఒక చారిత్రక మ్యూజియం లేదా విద్యా కేంద్రంగా మార్చి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్య ద్వారా, వివాదాస్పద చారిత్రక ప్రదేశాలను రోజువారీ వినియోగంలోకి తేవడం ద్వారా వాటి ప్రాధాన్యతను తగ్గించాలన్న ఆస్ట్రియా వ్యూహం స్పష్టమవుతోంది.

# సీజేపీ ఆందోళనకారులకు షాక్..

**హింసకు పాల్పడిన వారి పాస్‌పోర్టుల రద్దు**

**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** సీజేపీ ఆందోళనలో పాల్గొన్న వారిలో హింసకు పాల్పడ్డవారికి ఢిల్లీ పోలీసులు షాకివ్వనున్నారు. నిరసనలో హింసకు పాల్పడ్డవారి పాస్‌పోర్టు రద్దు చేయాలని పోలీసులు నిర్ణయించారు. నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా హింస చెలరేగిన సంగతి తెలిసిందే. ఒకపక్క విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేస్తే.. మరోపక్క పోలీసులు, భద్రతా బలగాలపై కొందరు రాళ్ల దాడి చేశారు. వాహనాలు, ఆస్తులు ధ్వంసం చేశారు. అలాంటివారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పోలీసులు నిందితుల్ని గుర్తించే పనిలో



ఉన్నారు. ఇందుకోసం సీసీటీవీ ఫుటేజ్, వీడియోలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను పరిశీలిస్తున్నారు. అనంతరం నిందితుల్ని గుర్తించి, వారి పాస్‌పోర్టులు రద్దు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు. ముఖ్యంగా ఆస్తుల ధ్వంసం, దాడులు, భద్రతా సిబ్బందిని గాయపర్చడం వంటి చర్యలకు పాల్పడ్డ వారిపై చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబోతున్నారు. వీరి పాస్‌పోర్టులు రద్దు చేస్తే విదేశాలకు వెళ్లే అవకాశాల్ని కోల్పోతారు. మరోవైపు నిందితులపై నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎస్ఏ)ను ప్రయోగించనున్నారు. ఈ మేరకు వచ్చే అక్టోబర్ 18 వరకు ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఈ చట్టాన్ని ఉపయోగించుకోవచ్చు. దీని ప్రకారం హింసకు పాల్పడే వ్యక్తులను 12 నెలల వరకు నిర్బంధంలో ఉంచవచ్చు. వారి చర్యలు భద్రతకు ముప్పుగా మారినా లేదా ప్రజా ఆస్తులకు భంగం కలిగించినా వారిపై చర్యలు తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. మరోవైపు నీట్ పేపర్ లీకేజీ విషయంలో సీజేపీ చేపట్టిన ఆందోళన ఇంకా కొనసాగుతోంది. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. దీనిపై కేంద్రం సీజేపీని చర్చలకు ఆహ్వానించింది. అయితే, సీజేపీ మాత్రం శుక్రవారం దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది.

# గుజరాత్‌లో భారీ వరదలు..

**-సురక్షిత ప్రాంతాలకు 1200 మంది తరలింపు..**

**- కేంద్ర సాయం కోరిన సీఎం**

**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** గుజరాత్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ గుజరాత్‌లోని అనేక ప్రాంతాలు భారీ వర్షాల కారణంగా నీట మునిగాయి. దీంతో దాదాపు 1200 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ పరిస్థితిని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ సమీక్షిస్తున్నారు. ఈ విషయంలో సాయం చేయాల్సిందిగా ఆయన కేంద్రాన్ని కోరారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, కోస్ట్ గార్డ్స్, రాష్ట్ర పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. సూరత్ ప్రాంతం నుంచి 1,500 మందిని,



నవ్సారి జిల్లా నుంచి 200 మందిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కావేరి నది ఉప్పొంగడం వల్ల నవ్సారి జిల్లాలోని 11 గ్రామాలు పూర్తిగా నీట మునిగాయి. వల్సాద్ జిల్లాపై వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు వెల్లడించారు. బుధవారం, గురువారాల్లో ఇక్కడ 1,100 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కొన్నిచోట్ల 600 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. అయితే, వర్షాలు మరింతగా కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనావేస్తోంది. వల్సాద్, నవ్సారి, సూరత్, తాపి జిల్లాల్లో అత్యధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో వర్ష ప్రభావంతో ఇంకా అనేక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన సీఎం భూపేంద్ర పటేల్ తమకు సాయం చేయాల్సిందిగా ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాను కోరారు. ప్రజలను రక్షించడం, తరలించడం వంటి సహాయక చర్యల్లో సాయం చేయాలని అభ్యర్థించారు.

# ఇస్రోలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశం..

**అర్హతలు, దరఖాస్తు వివరాలివే**

**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో (ద ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్)లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉంది. ఇస్రో.. ప్రపంచంలోనే అత్యుత్తమ అంతరిక్ష పరిశోధనా సంస్థల్లో ఒకటి. అనేక విజయాలు సాధించింది. ఇలాంటి సంస్థకు పని చేయడం అంటే దేశానికి సేవ చేయడమే అని భావించే వారు ఎందరో. అలాంటివారి కోసం ఒక అవకాశం కల్పిస్తోంది ఇస్రో. ఈ సంస్థలో ఇంటర్న్‌షిప్ చేసేందుకు ఔత్సాహిక యువత నుంచి దరఖాస్తులు కోరుతోంది. సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సుల్లో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి ఇందులో అవకాశం




కల్పిస్తోంది. కనీసం 60 శాతం మార్కులు ఉన్నవారు లేదా సీజీపీఏలో 10కి 6.32 శాతం వచ్చిన వారు అర్హులు. భారతీయులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇస్రోకు సంబంధించిన అనేక యూనిట్లలో, వివిధ విభాగాల్లో ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక్కడ పని చేసిన వారికి సర్టిఫికేషన్ లభిస్తుంది. ఇది భవిష్యత్తులో ఇతర సంస్థల్లో ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుంది. అయితే, ఈ ఇంటర్న్‌షిప్‌నకు సంబంధించి ఎలాంటి పారితోషికం ఉండదు. పైగా వసతి, భోజన ఖర్చులు విద్యార్థులే భరించుకోవాలి. ఇటీవలి కాలంలో ఇస్రోలో అనేకమంది సైంటిస్టులు రాజీనామా చేస్తున్నారు. వారిలో ఉన్నత విభాగాల్లో పని చేస్తున్న సీనియర్లు కూడా ఉన్నారు. వరుసగా సైంటిస్టులు రాజీనామా చేస్తుండటం సంచలనంగా మారింది. దీంతో ప్రస్తుతం ఇస్రోలో భారీగా ఖాళీలున్నట్లు తెలుస్తోంది. పదింట మూడు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 20,269 పోస్టులకుగాను ప్రస్తుతం 5,632 ఉద్యోగాలు ఖాళీ ఉన్నట్లు సమాచారం. ఇస్రోలో ఈ స్థాయిలో సిబ్బంది కొరత ఉండటం రెండున్నర దశాబ్దాల తర్వాత ఇదే మొదటిసారి. 2001-2002లో ఇక్కడ 14,847 మంది పని చేశారు. ఇస్రోలో ఇంటర్న్‌షిప్ పూర్తి వివరాల కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## కాంగ్రెస్ నిరసనల్లో నిజాయితీ లేదు

**న్యూఢీల్లి 23 జూలై (జర్నలిస్ట్ డైరీ) :** ప్రధాని మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన చేపట్టడాన్ని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి ఆంగ్మో తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ నిరసనల్లో నిజాయితీ లోపించిందని అన్నారు. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు నిరసనకు దిగినప్పుడే కాంగ్రెస్ కూడా వచ్చి నిరసనల్లో పాలుపంచుకుని ఉండాల్సిందని ఆమె అన్నారు. నిజమైన మద్దతును చూపించటంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని తప్పుబట్టారు. గురువారం ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రాజకీయ నాయకులు ప్రధాని నివాసం వద్ద ప్రదర్శన చేపట్టే బదులు, జంతర్ మంతర్ నిరసనల్లో పాల్గొని ఉండాల్సిందని అన్నారు. రాహుల్‌గాంధీ నిరసనల్లో చిత్తశుద్ధి లోపించిందని, రాజకీయ ప్రయోజనాల కోసం వాంగ్‌చుక్ ప్రతిష్ఠను వాడుకున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మభ్యపెట్టడం ఇక సాధ్యం కాదని, చిత్తశుద్ధి, నిజాయితీ లేనివారిని యువతే పంపించేస్తారని అన్నారు. కేవలం ప్రతీకాత్మక



చర్యలకు, నిజాయితీతో కూడిన విధానానికి మధ్య తేడాను ప్రజలు గుర్తించగలరని ఆమె అన్నారు. మంగళవారం ప్రశ్న పత్రాల లీకేజ్‌కు వ్యతిరేకంగా ప్రధాని నివాసం వద్ద రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఈ నిరసనలో ఆయా పార్టీల రాజకీయ నేతలు కూడా పాల్గొన్నారు. ఢిల్లీ పోలీసులు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలను బలవంతంగా అక్కడ్నుంచి తరలించటం రాజకీయంగా దుమారం రేపింది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# యువత వీధుల్లోకి వస్తే ప్రజాస్వామ్యం మేల్కొంటుంది



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంత ముఖ్యమో, ప్రజల శాంతియుత నిరసన హక్కు కూడా అంతే కీలకం. ఓటు ద్వారా ప్రభుత్వాలను ఎన్నుకోవడం ప్రజాస్వామ్యానికి మొదటి మెట్టు అయితే, ప్రభుత్వాల నిర్ణయాలను ప్రశ్నించడం, అన్యాయాలను ప్రతిఘటించడం దాని రెండో మెట్టు. ఇటీవల ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన వాంగ్ చుక్ 21 రోజులుగా చేపట్టిన నిరాహారదీక్ష , కాక్రోచ్ జనతాపార్టీ యువత నిరసనలు ఈ రెండో అంశాన్ని మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు తెచ్చాయి. ఇది కేవలం ఒక ఉద్యమం మాత్రమే కాదు; దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, పాలనా వ్యవస్థలపై విశ్వాస సంక్షోభం, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆందోళనల సమ్మిళిత రూపంగా కనిపించింది. ఈ ఉద్యమానికి ప్రత్యేకత రాజకీయ పార్టీల సమీకరణ కంటే స్వచ్ఛంద ప్రజా భాగస్వామ్యమే. సామాజిక మాధ్యమాల పిలుపుతో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది యువతీ యువకులు తమ సొంత ఖర్చులతో ఢిల్లీకి చేరుకోవడం ఒక కొత్త రాజకీయ సంకేతం. సంపన్న కుటుంబాల విద్యార్థుల నుంచి ప్రభుత్వ కళాశాలల యువత వరకు, సివిల్ సర్వీసుల అభ్యర్థుల నుంచి మహిళల వరకు విభిన్న వర్గాలు ఒకే వేదికపై కనిపించడం ఈ నిరసనకు విస్తృత సామాజిక స్వరూపాన్ని ఇచ్చింది. ఉద్యమం ఏ ఒక్క వర్గానికో, ప్రాంతానికో పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో యువత అసంతృప్తిని ప్రతిబింబించింది. ఈ అసంతృప్తికి మూలాలు కూడా స్పష్టంగానే కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా వివిధ నియామక పరీక్షల ప్రశ్నపత్రాల లీకులు, పరీక్షల రద్దులు, ఫలితాల ఆలస్యం, ఉద్యోగ నియామకాలలో జాప్యం లక్షలాది మంది అభ్యర్థులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. దేశంలో 15--29 ఏళ్ల యువతలో నిరుద్యోగం సాధారణ నిరుద్యోగ రేటుతో పోలిస్తే అనేక రెట్లు అధికంగా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎలో) మరియు భారత ప్రభుత్వ గణాంకాలు సూచిస్తున్నాయి. ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో ఉద్యోగాల కొరత మరింత తీవ్రంగా ఉందనే విషయం పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో విద్య, ఉపాధి, పారదర్శక నియామకాలు యువత ప్రధాన డిమాండ్లుగా మారడం సహజ పరిణామమే. ఈ నిరసనల సందర్భంగా చట్ట అమలు సంస్థల పాత్రపై కూడా తీవ్రమైన చర్చ జరిగింది. దేశీయ, అంతర్జాతీయ మీడియా కథనాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రసారమైన వీడియోలు శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న నిరసనకారులపై లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగం జరిగినట్లు చూపించాయి. అలాగే యూనిఫాం లేని వ్యక్తులు లాఠీలతో వ్యవహరించారనే ఆరోపణలు కూడా వినిపించాయి. కొన్నిచోట్ల రాళ్లతో నిండిన వాహనాలను, యాక్సిడెంట్స్ లో దెబ్బ తిన్న కొన్ని వాహనాలు ముందుగానే ఉంచి తరువాత జరిగిన హింసాత్మక ఘటనలకు నిరసనకారులనే బాధ్యులుగా చూపించే ప్రయత్నం జరిగిందని విమర్శలు వచ్చాయి. ఇది పూర్తిగా డిల్లీ పోలీసుల చేసిన కుట్రగా స్థానికంగా యువకులు తమ సెల్ ఫోన్లతో తీసిన అనేక వీడియో దృశ్యాలు సాక్షంగా కనపడుతున్నాయి. ఈ యువకుల చలో పార్లమెంట్ నిరసన ప్రధానను ఆధారంగా చేసుకుని పోలీసులు స్వయంగా రాళ్లు విసిరిన దృశ్యాలు కూడా సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీశాయి. అయితే ఇటువంటి ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక న్యాయ విచారణ జరగడం అత్యంత అవసరం. ప్రజాస్వామ్యంలో పోలీసు వ్యవస్థ రాజకీయ అధికారానికి కాదు, రాజ్యాంగానికి విధేయంగా పనిచేస్తుందనే నమ్మకం బలపడాలి. చరిత్ర చెబుతున్న ఒక వాస్తవం ఏమిటంటే, విద్యార్థి ఉద్యమాలను కేవలం రాజ్యం/అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ పోలీస్, సైనిక బల ప్రదర్శనలతో అణచివేయాలన్న ప్రతి ప్రయత్నం చివరికి మరింత పెద్ద ప్రజా చర్చకు దారితీసింది. 1974 జేపీ ఉద్యమం నుంచి హాంకాంగ్, దక్షిణ కొరియా, చిలీ, అమెరికా విశ్వవిద్యాలయాల వరకు ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు సామాజిక మార్పులకు దోహదపడ్డాయి. భారత రాజ్యాంగంలోని అధికరణ 19 పౌరులకు శాంతియుతంగా సమావేశం కావడానికి, అభిప్రాయాలను వ్యక్తపరచడానికి హక్కు కల్పిస్తుంది. ఆ హక్కు వినియోగాన్ని భద్రపరచడం ప్రభుత్వ బాధ్యత. ఈ ఉద్యమంలో మరో విశేషం ప్రధాన స్రవంతి మీడియాపై యువత వ్యక్తం చేసిన అసంతృప్తి. అనేక టెలివిజన్ చానళ్లు, పత్రికలు ఉద్యమాన్ని తగిన ప్రాధాన్యంతో చూపలేదని నిరసనకారులు ఆరోపించారు. అందువల్ల సమాచారం కోసం యువత సామాజిక మాధ్యమాలపై ఎక్కువగా ఆధారపడింది. అయితే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం కూడా వేగంగా వ్యాపించే ప్రమాదం ఉన్నందున, సంప్రదాయ మీడియా మరియు డిజిటల్ మీడియా రెండూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం మరింత పెరిగింది.

ఈ ఉద్యమానికి మరో ముఖ్యమైన కోణం అంతర్జాతీయ సంఘీభావం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు, పలు విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు వివిధ నగరాల్లో ర్యాలీలు నిర్వహించి సంఘీభావం ప్రకటించారు. సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రపంచీకరణ యుగంలో స్థానిక సమస్యలు అంతర్జాతీయ చర్చగా మారడం ఇప్పుడు సాధారణమవుతోంది. అందువల్ల దేశీయ ఉద్యమాలపై ప్రపంచ దృష్టి పడటం కూడా సహజ పరిణామమే.

సోనమ్ వాంగ్‌చుక్ ఈ ఉద్యమంలో ఒక ప్రతీకగా నిలిచినా, ఈ కాక్రోచ్ జనతాపార్టీ నాయకులు,యువత చేస్తున్న పోరాటం వ్యక్తి ఆరాధన కంటే విలువల కోసం జరిగిన ఉద్యమంగా కనిపించింది. విద్య, ఉపాధి, పారదర్శకత, పర్యావరణ పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, సమాన అవకాశాలు వంటి అంశాలే యువతను ఒక వేదికపైకి తీసుకొచ్చాయి. ఇదే ఈ ఉద్యమాన్ని ఇతర రాజకీయ సమీకరణల నుంచి భిన్నంగా నిలబెడుతోంది.

ఏ ప్రజాస్వామ్యానికైనా అతిపెద్ద బలం భయపడని పౌర సమాజం. యువత వీధుల్లోకి రావడం అనేది వ్యవస్థ విఫలమైందనే తీర్పు ఇస్తుంది; వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారనే సంకేతం అందులో ఉంది. అదే సమయంలో నిరసనలు కూడా పూర్తిగా అహింసాయుతంగా, రాజ్యాంగబద్ధంగా కొనసాగుతుంది. ప్రభుత్వం విమర్శలను దేశద్రోహంగా కాకుండా ప్రజాస్వామ్య స్పందనగా చూడాలి. పోలీసు వ్యవస్థ చట్టపరమైన పరిమితుల్లోనే వ్యవహరించాలి. మీడియా అధికారానికీ, ప్రతిపక్షానికీ కాకుండా సత్యానికే అద్దం పట్టాలి.

చివరికి ఈ ఉద్యమం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. యువత కోరుతున్నది ఒక అసమర్థుడైన విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ను మాత్రమే. ఇది అతని అధికార మార్పు మాత్రమే కాదు; పాలనా విధానంలో నమ్మకం, విద్యలో న్యాయం, ఉద్యోగాల్లో పారదర్శకత, రాజ్యాంగ హక్కులకు గౌరవం. ఈ హెచ్చరికను పాలకులు వినగలిగితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. వినలేకపోతే అసంతృప్తి మరింత విస్తరించే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో శాశ్వత విజేతలు ప్రభుత్వాలు కావు; చివరికి గెలవాల్సింది రాజ్యాంగం, ప్రజల విశ్వాసం, శాంతియుత ప్రజా స్వరమే.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

## శిథిలావస్థకు చేరిన కిషన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

**- నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామ పెద్దల విజ్ఞప్తి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** కిషన్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనల మధ్య చదువులు కొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం దుస్థితిపై తక్షణమే స్పందించి నూతన భవనం నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. “ఏ దయ మీ దయ మా మీద లేదు.. ఇంత నిర్లక్ష్యమా? ఇది మీకు తగదు” అంటూ పాఠశాల దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలమైన భవనంలో విద్యార్థులు ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. గత గ్రామపంచాయతీ పాలకుల హయాంలో పాఠశాల మరమ్మతుల కోసం గత ప్రభుత్వం రూ.49 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టకుండా ఆ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను తిరిగి పంపించారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా పాఠశాల భవన నిర్మాణం లేదా మరమ్మతులకు చర్యలు తీసుకుని విద్యార్థులకు భద్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామస్తుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ.. పాఠశాల భవనం సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ నరసింహులు, ఉప సర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి శ్రీనివాస్, మిద్దెల మల్లారెడ్డి, చిలకమర్రి రాములమ్మ, చించేటి శ్రీనివాస్ గౌడ్, వడ్ల కాశీనాథ్, హరిశంకర్ యాదవ్, దాసరి యాదగిరి, మిద్దెల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## హలో విద్యార్థి చలో కోస్గి

**కోస్గిలో మహా ధర్నా**
**విద్యార్థి సంఘాల జేఏసీ పిలుపు**



**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జులై 23:-** ఢిల్లీలో న్యాయమైన హక్కుల కోసం ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన భౌతిక దాడిని నిరసిస్తూ కోడంగల్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 24/07/2026 నాడు హలో విద్యార్థి! చలో కోస్గి!' అనే నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నినాదంతో కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. దేశ అభివృద్ధికి భవిష్యత్తుకు విద్యార్థులే మూలస్తంభాలని వారిపై జరుగుతున్న దాడులను ఖండించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జేఏసీ నాయకులు రెడ్డి శ్రీను పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే విద్యార్థుల హక్కులను కాలరాయడం సరికాదని దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి కోడంగల్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు యువకులు మేధావులు ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోడంగల్ విద్యార్థి సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది.

## పేపర్ లీక్ అంశంపై రాహుల్ ప్రియాంక గాంధీ అరెస్టులు సిగ్గుచేటు





**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ) జులై 23** నవాబుపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటు నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావు గారు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైఫల్య వైఖరితో చీజుజు పేపర్ లీక్ కావడం తో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాను తక్షణ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వాళ్లను అన్యాయంగా అక్రమంగా నాటి ఛార్జ్ చేయడం విడ్డూరమని పేర్కొన్నారు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న విద్యార్థులను పోలీసుల ముసుగులో ఇతర గుండాలు కూడా చేరి విద్యార్థుల పైన లాటి చార్జి చేపట్టి వాళ్లను అక్రమ అరెస్టులు చేపట్టి టియర్ గ్యాస్ ఉపయోగించి విద్యార్థుల పై ప్రయోగించి వారిని తీవ్ర ఇబ్బంది గురి చేయడం జరిగింది ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా ధర్నా చేపట్టవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పోలీస్ రాంరెడ్డి ప్రభాకర్ మల్లారెడ్డి బల్వంత్ రెడ్డి కేశవ పల్లి సర్పంచ్ నాగిరెడ్డిపల్లి సర్పంచ్ ఇతర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అస్సల్ బదల్ గయా.. నఖల్ చల్ గయా..!

**-ఉద్యమకారులకు అవమానం - సమైక్యవాదులకు సన్మానం..**

**-ఎమ్మెల్యే శంకర్ చెప్పినా వివక్ష చూపిన సమైక్యవర్గం..**

**-ఉద్యమంలో పనిచేసింది ఒకరు - ఉద్యమకారులుగా వెలుగుతున్నదొకరు..**

**-షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఎ. శ్రీధర్ రెడ్డి..**

**-ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో వివక్షపై ఉపాధ్యాయుల ఆగ్రహం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** ఉద్యమంలో పగలు, రాత్రి పని చేసింది ఒకరు.. చివరికి ఉద్యమకారులుగా వెలుగు వెలుగుతున్నది మరోకరు.. ఆనాడు ఉద్యమాన్ని వ్యతిరేకించిన వాళ్లే ఈరోజు నాయకులుగా మారి ఉద్యమకారులుగా పేరు తెచ్చుకున్నారు.. అసలైన ఉద్యమకారులకు అవమానం.. సమైక్యవాదులకు సన్మానం.. ఇది ఎక్కడి న్యాయం..? అంటూ షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఏ. శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలో సమావేశమైన ఉపాధ్యాయులు ఇటీవల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సన్మాన కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన సొంత ఖర్చుతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఈ సందర్భంగా ఆయనకు మనస్పూర్తిగా ఉద్యమ వందనాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. అయితే 2009 నుంచి 2014 వరకు తెలంగాణ పోరాటంలో భాగస్వాములైన తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీని విస్మరించి తెలంగాణ వ్యతిరేకులను ఎమ్మెల్యే ప్రోత్సహించడం తమకు బాధ కలిగించిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమకారులందరినీ గుర్తించి వారిని కలుపుకోవాలని చెప్పినప్పటికీ ప్రస్తుత జేఏసీ చైర్మన్ తదితరులు ఆనాటి సమైక్యవాది ఐదారు ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ వారందరినీ విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరోపించారు. ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారందరినీ సంఘ సభ్యులుగా గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడం ఆక్షేపణీయమని అన్నారు. పి ఆర్ టి యు, టి పి ఎస్ యు, ఏపీ టీఎస్, గిరిజన ఉపాధ్యాయ సంఘం వంటివి ఉన్నప్పటికీ వాటన్నిటినీ విస్మరించి కొందరిని మాత్రమే ఉద్యమకారులుగా ప్రకటించుకోవడం అన్యాయం అన్నారు. షాద్ నగర్ ప్రాంతంలో పండగ రోజుల్లో కూడా ఉద్యమాన్ని కొనసాగించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడినందుకు తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేసిన కృషి మరువలేనిది అన్నారు. ధూమ్ ధాం, వంటావార్పు, మానవహారం లాంటి ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్లు వెల్లడించారు. ఇలా ఏకపక్షంగా కార్యక్రమాన్ని నిర్వహించడం బాధాకరమని తెలిపారు. ఆనాటి పోరాట సంఘాలు, నాయకులు, కుల సంఘాలు, ఇతర సంఘాల ద్వారా వివరాలు సేకరించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా అందరినీ సమైక్యంగా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే శంకర్ వాస్తవాలను గ్రహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. టిటిజెఏసీ నేతలు సురేష్ కుమార్, అబ్దుల్ మన్నన్, మొహమ్మద్ అలీ, పాండురంగయ్య, వెంకటరెడ్డి, చెన్నూరి రమేష్, నాజర్ అలీ, సత్యనారాయణ, నర్సింలు, మనోహర్, గణేష్ కుమార్, సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాష్, బద్య, బిఎంబి రాజు, ప్రవీణ్ కుమార్, బుచ్చయ్య, బాలరాజు, వెంకటరమణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు..

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## కొలన్ కుటుంబ సభ్యులు సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం అబినందనీయం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**జర్నలిస్ట్ డైరీ, నాగోలు:** కాలనీ వాసులు అవసరాల కోసం సామాజిక, సాంస్కృతిక, కార్యక్రమాల కోసం సొంత నిధులతో కొలన్ కుటుంబ సభ్యులు కమ్యూనిటీ హాల్ నిర్మించడం అభినందనీయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్ రాజ్యలక్ష్మి కాలనీలో కొలన్ రాజ్యలక్ష్మమ్మ (పెద్దగౌడ్) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొలన్ నర్సింహా గౌడ్ కొలన్ ప్రబాకర్ గౌడ్, కొలన్ చంద్రశేఖర్ ఆజాద్. కొలన్ భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవనం నిర్మించి కాలనీవాసులకు అంకితం చేశారు. ఈ కమ్యూనిటీ భవనను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంబించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే శాశ్వత ఆస్తిని నిర్మించి ప్రజలకు అందించిన దాతలను ఆయన అభినందించారు. అనంతరం యువ నాయకులు చంద్రశేఖర్ అజాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాజీ నాగోలు స్కూల్ కమిటీ అధ్యక్షులు బద్దం వెంకటేష్ గౌడ్, సీనినియర్ బీఆర్ఎస్ నాయకులు అనంతుల రాజరెడ్డి. తూర్పటి చిరంజీవి. రంగేశ్వరి నాయుడు. సతీష్ యాదవ్, రంజిత్ గౌడ్, బద్దం మహేందర్ గౌడ్, రావుల శ్యామల చూదగిరి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల పాల్గొన్నారు. రావుల రాజుగౌడ్, దాస్ గౌడ్.

– రాజ్యలక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం భవనంను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. చంద్రశేఖర్‌అజాద్ తదితరులు..

# విద్యార్థులకు అండగా మేముంటాం.. విద్యార్థులపై లాఠీచార్జి చేస్తారా..ఎంత దారుణం..

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలేదేలే..**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** దేవుడి అక్షింతలను ఇంటింటికి ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. కానీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఇదొక్కటి దారుణం.. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా.. మోదీ ఖబర్దార్.. బిజెపి ఖబర్దార్.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక చేశారు.షాద్ నగర్ పట్టణ కూడలిలో నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఆయన మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు బలి అయ్యాయని, 22 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అండగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే విద్యార్థులపై లాఠీలు విసరడమే కాకుండా, రాహుల్ గాంధీని కూడా గాయపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చించేందుకు రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ముందుకు






రావడంలేదని అన్నారు. ఇప్పటిదాకా గాంధేయ మార్గంలోనే ఆందోళన చేశామని, ప్రభుత్వం దిగి రాకుంటే పార్లమెంటును ముట్టడించడానికి కూడా తాము సిద్ధమే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఒక అసమర్థ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్న ఏ దేశంలో ప్రజాస్వామ్య విరుద్ధంగా ఇలా ప్రభుత్వాన్ని కొనసాగించడం దారుణమని అన్నారు. అందుకే ప్రభుత్వంతో విసిగి వేసారిన విద్యార్థులు ఆందోళనకు దిగారని, వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని, వారికి సమాధానం దొరకేదాకా తాము బాసటగా ఉంటామని వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను లాఠీలతో కొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలలో తప్పులు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేశారని, కేవలం రైలు ప్రమాదం జరిగినందుకే నైతిక బాధ్యత వహిస్తూ లాల్ బహదూర్ శాస్త్రి లాంటివాళ్ళు రాజీనామాలు చేశారని గుర్తు చేశారు. అలాంటిది విద్యార్థులకు ఇంత అన్యాయం జరుగుతున్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, పోరాటమే మార్గంగా ముందుకు సాగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వేశర్,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం, వివిధ మండల పార్టీ అధ్యక్షుడు లు, ప్రతినిధులు,విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ, ఢిల్లీ లాఠీచార్జి, రాహుల్ అరెస్ట్ పై వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన

**– వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**

**వికారాబాద్:**
**జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** నీట్ పేపర్ లీకేజీ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, రాహుల్ గాంధీ అరెస్ట్ లకు వ్యతిరేకంగా ఈరోజు వికారాబాద్ పట్టణంలోని NTR చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసనలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య పాల్గొన్నారు.




# చిన్న పిల్లల డైపర్ల లికేజి లేదు కానీ నీట్ పేపర్ ఎలా లీక్ అయింది

**-ఢిల్లీ లో విద్యార్థులపైన లాఠీలల్లో అనుప మొలలు పెట్టి దాడి చేస్తారా...**

**-భేటీ పడవో భేటీ బచావో ఇదేనా.... ఆడపిల్లల బట్టలు చింపి కొడుతారా...**

**-విద్య మీద అవగహహన లేనోళ్ళు మోడీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలె.**

**-శ్రీను నాయక్ ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు.**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** మొన్న ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర శాంతియుత మార్గం లో విద్యార్థుల నీరసనను పోలీసులు చొరబడి అదేవిధంగా సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు నాటిలతో ఇనుప చెవులు పెట్టిన కర్రలతో రాళ్లతో దాడి చేయడానికి ఆ రక్తం ఏరులై పారేచడాన్ని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఖండించారు. ఈ దేశంలో బేటీ బచావో బేటి పడావో అనేటువంటి మోడీ విద్యార్థులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన అన్నారు అదేవిధంగా పెరుగుతున్న సాంకేతిక పరిణామం భాగంగా చిన్నపిల్లల డైపర్ లో లీకేజీ కావడం లేదు కానీ నీటి పేపర్ ఎలా లీక్ అయిందని ప్రశ్నించారు. అక్షరమైనటువంటి నరేంద్ర మోడీ ధర్మేంద్ర ప్రధాన్ గుండాయిజాన్ని పెంచి పోషిస్తున్నటువంటి పోలీసుల బస్సులో గుండాలతో సేవించి పోలీసులను వారిపై మోహరించి ఈ దేశ భావిభారత పౌరులు అయినటువంటి విద్యార్థిని విద్యార్థులపై తీవ్రమైన దాడి చేయడానికి ఖండిస్తూ అమీషా మోడీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాల్ని తెలియజేశారు

దళితుల పైన దాడి.
ముస్లిం ల పైన దాడి.
ఆదివాసీ ల పైన దాడి.
మహిళలపైన దాడి.
మైనార్ల పైన దాడి.
ముసలోళ్ల మీద దాడి.
విద్యార్థులమీద దాడి...
ఉద్యోగుల మీద దాడి...
పత్రిక మీద దాడి..
ప్రతి పక్షం మీద దాడి....
పల్లెల మీద దాడి..
ప్రకృతి మీద దాడి....

బ్యాంకు ను దొచ్చిన్రు గుడులను దోచిన్రు.....గుడి సొమ్ములను దోచిరి...
అడవులను దోచిరి అడవి సంపదను దోచిరి.....
వద్దు రా నాయన ఈ బీజేపీ...
విద్యార్థులపైన దాడిని ఖండిస్తూ సకల సమాజం మేలుకో...
మోడీ అమిత్ షా దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలె....
అని డిమాండ్ చేశారు..

## నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ ఆగ్రహం

**రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ చింతపల్లి చౌరస్తాలో నిరసన**



**చింతపల్లి, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సంఘీభావంగా చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.టీపీసీసీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచివేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిని వదిలిపెట్టరాదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను విడనాడి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి!

**- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ఒకేసారి విడుదల చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవంతమైన 'చలో కలెక్టరేట్'**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ (రూ×రూఫీ) రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలో 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. "హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థి హక్కుల సాధన కోసం నాయకులు, విద్యార్థులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్ చౌహన్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, గత కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను




విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పత్లావత్ ఆకాష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా వినోద్ నాయక్, జిల్లా నాయకురాలు పార్వతి, మండల నాయకులు జూనొతల భాను ప్రకాష్, ఆందోజు నిఖిల్, వెంకట్ దుర్గా ప్రసాద్, చందు, క్రిష్, అరవింద్, మధు, హర్షిత్, గణేష్, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# మహిళా ఉద్యమకారులను మరిచిపోయారా సార్...

**-బతుకమ్మలతో ఉద్యమానికి ఊపు తీసుకొచ్చాం..**
**-ప్రతి ఆందోళనలో పాలుపంచుకున్నాం..**
**-అమరవీరుల స్తూపం వద్ద మహిళా ప్రతినిధులు ఎక్కడ..?**
**-మా పోరాటాలకు విలువ లేదా..**
**-షాద్ నగర్ మహిళా ఉద్యమకారిణి అరుణ తదితరుల ప్రశ్న**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) బతుకమ్మలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాం.. ప్రతి ఉద్యమంలోనూ పాలుపంచుకున్నాం.. ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పోరాడాం.. కానీ మా ఉద్యమానికి విలువ ఎక్కడిది..? అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవంలో మాకు కనీస ఆహ్వానం ఎక్కడ..? అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, మహిళా ఉద్యమకారిణి అరుణ, ఇతర మహిళ ఉద్యమకారులు ప్రశ్నించారు. ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు కార్యక్రమంలో తమకు కనీస ఆహ్వానం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి సకలజనుల సమ్మె, బతుకమ్మలు, వంటి,వార్పు, రైల్ రోకో లాంటి అన్ని కార్యక్రమాలలో తాము పాలు పంచుకున్నామని గుర్తు చేశారు. ప్రతి పోరాటంలో తమ భాగస్వామ్యాన్ని సమానంగా అందించినప్పటికీ సన్మానాలు, సత్కారాల విషయంలో మాత్రం తమను వెనక్కి నెట్టి పురుషులు మాత్రమే తెరమీద కనిపిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులకు చేసిన సన్మాన కార్యక్రమాలలో తమను విస్మరించారని పేర్కొన్నారు. బతుకమ్మలు తల మీద ఎత్తుకొని కిలోమీటర్ల కొద్దీ విసుగు లేకుండా తాము ప్రయాణం చేస్తూ ఉద్యమించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ఉద్యమానికి ఎందుకు విలువ ఇవ్వడం లేదో ప్రస్తుతం ఉద్యమకారులుగా చెప్పుకుంటున్న నాయకులు సమాధానం ఇవ్వాలని ప్రశ్నించారు. ఉద్యమంలో ఉన్నవాళ్లను వెనక్కి నెట్టి లేనివాళ్లు ఉద్యమకారులుగా రాజ్యమేలడం సరికాదని హితువు పలికారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ వివక్షను గుర్తించి భవిష్యత్తులోనైనా మహిళా ఉద్యమకారులకు తగిన గుర్తింపును ఇవ్వాలని వారు కోరారు. ఉద్యమ నాయకురాలు అరుణతో పాటు, ఆనాటి మహిళా ఉద్యమకారులు అంజమ్మ, అనురాధ, కే .జానకి, పుష్ప, నీరజ, రత్న, భ్రమరాంబ, అనురాధ, సర్వమంగళ, అరుంధతి, శ్యామల, ఊర్మిళ, శ్రీదేవి, శశికళ, రజిత, అపర్ణ, అన్నపూర్ణ, జానకి ,శశికళ, రాఖీ, రాధికమ్మ ఈ ప్రకటన చేసిన వారిలో ఉన్నారు.

# పంట బీమా అమలయే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తాం

## బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.





మిడ్జిల్, జులై 23, (జర్నలిస్ట్ డైరీ) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమల యువకులకు భారతీయ జనతా పార్టీ పోరాటం పాపము అని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు పంట బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఊరుకొండ మండల కేంద్రంలో గురువారం తాసిల్దార్ జాకీర్ అలీ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు పట్టణ నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పంట బీమా పథకం ఎంతో రక్షణ కల్పిస్తుందని అన్నారు రైతులకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జ్ఞాపకం లేకుండా ఫసల్ బీమా పథకాన్ని వెంబడి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మాజీ అధ్యక్షు లు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఎల్వోసీ పత్రాలను అందజేసిన గాంధీ.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :

శేరిలింగంపల్లి నియోజవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్వోసీ మంజూరి పత్రాలను తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాలకు అందచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన





ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

1.మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ కి చెందిన ఎండీ షాబుద్దీన్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1,25,000/- ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు

2. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ కి చెందిన శోభా కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 75,000/- డెబ్బై ఐదు వేల రూపాయలు మొత్తం 2,00,000/- రెండు లక్షల రూపాయలు మంజూరి అయినవి అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి, లియకత్, అష్రఫ్, రాజన్, యాసిన్ మునిర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లును అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెడతాం

## క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ




ఆమనగల్లు,జులై23 (జర్నలిస్ట్ డైరీ) : నాలుగు దశాబ్దాలుగా సమాజ సేవలో విశిష్ట సేవలందిస్తున్న లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లును జిల్లా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ అన్నారు.గురువారం ఆమనగల్లు పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన క్లబ్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయడమే తమ లక్ష్యం అని, సమాజంలోని నిరుపేదలు, అవసరమైన వారికి నాణ్యమైన సేవలు అందించడమే క్లబ్ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ జిల్లా గవర్నర్ చెన్నకేశవరెడ్డి,లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా.వి. దామోదర్ రెడ్డి హాజరై క్లబ్ చేపట్టనున్న సేవ కార్యక్రమాలను అభినందిస్తూ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లయన్ ఎంగలి బాలకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో నియోజకవర్గస్థాయిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంకుల ఏర్పాటు, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాక బహుమతులు అందజేయడం,అవసరమైన ప్రాంతాల్లో బస్సు షెల్టర్ల ఏర్పాటు వంటి ప్రజలకు ఉపయోగపడేటువంటి కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. అంతేకాకుండా విద్య,ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ,యువత ప్రోత్సాహం, సామాజిక సేవ రంగాల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి శ్రీనివాస్ గుప్తా,జూలూరు రమేష్,లింగయ్య, చంద్రశేఖర్,ఓంకారం,రామిరెడ్డి,క్లబ్ పిఆర్ఓ పాష,గోవర్ధన్ రెడ్డి,డా.వెంకట్ రెడ్డి,కృష్ణమూర్తి క్లబ్ సమన్వయకర్త వీరబొమ్మ బిక్షపతి,వెంకటేష్,రాజేందర్ యాదవ్,వినోద్,పిప్పళ్ళ వెంకటేష్,జలకం రమేష్,మల్లేష్, అంజయ్య,సునంద,నరసింహ,పురుషోత్తం రెడ్డి,చుక్క అల్లాజిగౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు

రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) : ఈరోజు ఫరూక్ నగర్ మండల ఎంపీడీవో ఆఫీసులో, గౌరవ ఎంపీడీవో శ్రీకాంత్ గారి అధ్యక్షతన వర్షాకాలం అత్యవసర పంటల ప్రణాళికపై ఫరూక్నగర్ మండల సర్పంచులకు, డిప్యూటీ సర్పంచులకు, విలేజ్ సెక్రటరీలకు మరియు ఏ.ఈ.ఓ లకు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఈరోజు మధ్యాహ్నము హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు ఆరోగ్యము, పరిసరాల పరిశుభ్రత, పోషక ఆహారము మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అందరూ వర్షా కాలములో అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించుకుంటూ, పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఇంటి పరిశుభ్రలు పరిశుభ్రత ఉంచుకుంటూ, వర్షాకాలంలో ఇంటి ముందు ఇంటి పక్కల ఇంటి వెనకాలో మురికి నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలని, ఆ మురికి నీళ్లలో ఈగలు మరియు దోమలు ఉత్పత్తి అయి, వివిధ రకాల వ్యాధులను ప్రబలిస్తాయని తెలియజేశారు. దోమలలో అనాపిలిస్ దోమ, క్యూలేక్స్ దోమ, ఎడిస్ (టైగర్ దోమ) అనే వివిధ రకాల దోమలు ఉంటాయని, ఈ దోమల వలన మలేరియా వ్యాధి, ఫైలేరియా వ్యాధి, డెంగు వ్యాధి మరియు చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలుతాయని తెలియజేశారు. మలేరియా వ్యాధి



మరియు డెంగ్యూ వ్యాధి తీవ్రమైనచో ప్రజల ప్రాణాల కె ముప్పు వస్తుందని చెప్పారు. అందువలన మన ఇంటి చుట్టుపక్కల మరియు గ్రామాలలో దోమలు పెరిగే ఆవాసాలను, నీటి నిలువలను ఉండకుండా చూడాలని జై శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే అందరూ వర్షాకాలంలో దగ్గు, జలుబు, జ్వరము రాకుండా ఉండాలంటే నీళ్లను వేడి చేసుకొని, గోరువెచ్చని నీళ్ల తాగాలని, మనము తీసుకునే ఆహారంలో, పోషక పదార్థాలు ఉండే హారపదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాల లో తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు మరియు గుడ్డు ఉండేటట్లు చూసుకోవాలని చెప్పారు. మంచి పోషకాహారం తీసుకోవడం వలన మానవుని శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, ఎలాంటి వ్యాధులు రాకుండా, వ్యాధి నిరోధక శక్తి కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, అగ్రికల్చర్ ఆఫీసర్ నిశాంత్ కుమార్, హెచ్ ఓ మేడం, ఏపీఓ మేడం , డి ఈ సార్, ఏ.ఈ సార్ , ఏపీఎం జంగయ్య మరియు ఫరూక్నగర్ మండల సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, ఏ.ఈ.వో.లు, విలేజ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదింటి నిర్మాణానికి చేయూత




ఆమనగల్లు,జులై23 (జర్నలిస్ట్ డైరీ) : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు లో ఓ పేదింటి నిర్మాణానికి అవసరమగు స్టీల్, సిమెంటును ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. 12వ వార్డుకు చెందిన పసుపులేటి లక్ష్మమ్మ భర్త వెంకటేష్ ఇంటి నిర్మాణం జరుపుతున్నారు.ఆ పేదింటి నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా పూర్తి ఇంటి స్లాబ్ నిర్మాణం కొరకు అవసరమగు స్టీల్,సిమెంట్ ను సమకూర్చడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఇంటి నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 23 (జర్నలిస్ట్ డైరీ) :**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ– ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తాజా మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ– ఎస్ఐఆర్ లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి బిఎల్వో లకు అందచేయాలని, ప్రతి ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలియచేశారు.రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా SIR కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని ,చివరి తేదీ జూలై 24 వరకు మాత్రమే నేను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తో ఓటు హక్కు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియచేశారు.
SIR కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని,సువర్ణ అవకాశం అని, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో బారీగా నమోదు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారు కానీ ఎన్యుమరేషన్ ఫామ్ లు నింపడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, బీఎల్వో లు బాగా కష్టపడుతున్నారు అని, తక్కువ సమయం ఉండటం వలన, 5 రోజులు లేటు గా ఫామ్స్ రావడం , హై రైజింగ్ బిల్డింగ్, విల్లాస్ , గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాలలోకి బీఎల్వో లను అనుమతివ్వకపోవడం వలన ఇబ్బందికర పరిస్థితులను గమనించడం జరిగినది అని తెలియచేశారు. వీటన్నింటినీ అధిగమించడానికి ఈ వారం రోజులు బాగా కష్టపడి ప్రజల్లోకి విస్తృత అవగాహన పెంచి, ఓటు నమోదు పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ఓటు నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, , యువత,కాలనీల అసోసియేషన్ సభ్యులు, గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులు ,సోషల్ వర్కర్స్ ప్రజాప్రతినిధులు SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియచేశారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో గొప్ప ఆయుధం అని, 18 సంవత్సరాలు ప్రతి వయోజనుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని , భావి భారత పౌరుడిగా నైతిక హక్కు ఓటు హక్కు అని, అందరూ నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఉంది అని, చాలా ఇండ్లలో ఎన్యుమరేషన్ పత్రాలు నింపిన తరువాత దీూా కు అందచేయట్లేదు అని, కానీ ఎన్యుమరేషన్ పత్రాలు నింపి సంతకం చేసి దీూా కి వెనక్కి ఇచ్చినప్పుడు మాత్రమే ఓటు నమోదు అవుతుంది అని, ఇవ్వని వారి ఓటు హక్కు ను కోల్పోవడం జరుగుతుంది అని తెలియచేశారు.అనేక కోణాలలో ఆలోచిస్తే ఓటు హక్కు ను కోల్పోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని, అనేక సంక్షేమ పథకాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది అని, కళ్యాణ లక్ష్మీ, షాది మూబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, సబ్సిడీ,లోన్ లు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే భవిష్యత్తు అంధకారం అవుతుంది అని, ప్రతి అంశానికి ఆధార్ కార్డ్ ను అడిగినట్టే , భవిష్యత్తు లో ఓటు హక్కు ఏ ప్రాంతంలో ఉంది, ఓటు హక్కు ఉందా అని అడిగే పరిస్థితి వస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని కావున ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు ను నమోదు చేసుకోవాలని,గాంధీ చైర్మన్ గాంధీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని, కలెక్టర్ గారు, జోనల్ కమిషన్ గార్లు నిత్యం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, అధికారులకు సూచనలు,సలహాలు ఇస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్నారు అని, ప్రతి ఒక్కరు సహకరించి SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అప్పుడే ప్రతి ఒక్కరికి నమోదు అవుతుంది అని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని , ఓటు నమోదు కు జూలై 24 వ తేదీ చివరి తేదీ అని బీఎల్వో లు మీ ఇంటికి వచ్చి ఓటు నమోదు చేస్తున్నారు అని, SIR తర్వాత నమోదు చేసుకుంటామంటే అవకాశం ఉండదు అని, అప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి అని, అప్పుడు మీరు అధికారుల చుట్టూ తిరగాలని, రకరకాల పత్రాలు చూపించుకోవాల్సి వస్తుంది అని, ఇప్పుడు పాత ఓటు చూపించి పూర్తి వివరాలు నింపి ఓటు హక్కు ను పొందడం సులభతరం అని తెలియచేశారు.SIR లో భాగంగా ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారు అని, ఫామ్ తిరిగి బీఎల్ ఓ కు ఇచ్చినవారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, బీఎల్ ఓలు ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారని, తిరిగి బీఎల్ఓ నే తీసుకుంటారని, ఇలా ప్రతి ఇంటికి మూడు సార్లు వస్తారని తెలిపారు. ఎన్యూమరే షన్ ఫామ్ లో కుటుంబంలోని ఎవరైనా ఒకరు సంతకం చేయాల్సి ఉంటుందని, లేదంటే ముసాయిదా ఓటరు. జాబితాలో పేరు ఉండదన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్ అక్ నాలెడ్జిమెంట్ కూడా ఇస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ అందజేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. ఫామ్ ఇచ్చినవాళ్ల పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని, తర్వాత ఫైనల్ ఓటరు జాబితాలో కూడా ఉంటుందని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు ఉండనివాళ్లకు సంబంధించిన జాబితాను ఈ ఆ0 ఆఫీసుల వద్ద పబ్లిష్ చేస్తామని చెప్పారు. వారికి ఈఆర్ ద్వారా నోటీసులు జారీచేస్తారని, ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులను జతపర్చి అధికారులకు అందజేయాలని సూచించారు.

## బలవంతంగా మూసివేస్తే చర్యలు తప్పవు

**ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహార**

**నారాయణఖేడ్,జులై 23 (జర్నలిస్ట్ డైరీ) :**
స్వచ్ఛందంగా కళాశాలలు,పాఠశాలలు మూసివేస్తే పర్వాలేదని అట్లా కాకుండా విద్యార్థి సంఘాల నాయకులు బలవంతంగా మూసివేస్తే చర్యలు తప్పవని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్.ఉమాహారతి తెలిపారు.గురువారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ..కొన్ని విద్యార్థి సంఘాలు,పార్టీల నాయకులు ప్రతీ చిన్న విషయానికి,ఎక్కడో ఏదో జరిగితే సాకుగా చూపించి విద్యాలయాలను మూసివేయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చింది అన్నారు.అసలు సంఘాల నాయకులకు అనుమతులు లేకుండా ప్రభుత్వ కళాశాలలు మరియు పాఠశాలలోకి వెళ్ళడానికి వీలు లేదని,ఎవరైనా బలవంతంగా చొరబడి బెల్ కొట్టిన,తరగతి గదులలోకి వచ్చిన, బయటకు వెళ్ళండి అని మైకులో చెప్పిన పోలీసులకు పిర్యాదు చేయాలన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**గుర్రంపోడ్, జూలై23 (జర్నలిస్ట్ డైరీ) :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ, దేశంలో 'నీట్' పరీక్ష అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి ఓర్వలేకే కేంద్రం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును మోదీ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల



గొంతు నొక్కే ఇలాంటి బెదిరింపులకు కాంగ్రెస్ భయపడదని, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవికుమార్, మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, చనమల్ల యాదవ రెడ్డి, కుప్ప అమరేందర్, మేడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఆవుల వెంకన్న, వలిశెట్టి మధు, మండల పరిధిలోని సర్పంచులు మారపాక శంకర్, మారపాక నరేందర్, వెలగపూడి రాంబాబు రావు, గుండెబోయిన కిరణ్ కుమార్, మేకల సత్యనారాయణ, దాసరి సైదులు, కస్తూరి సురేష్, పందుల రమేష్, కొత్త రమేష్, కన్నెబోయిన సత్తయ్య, దాస శంకర్, గడ్డం హనుమాన్ రెడ్డి, వెలుగు యాదయ్య, శివర్ల శేఖర్, కొండమీది వెంకటయ్య, ఎడ్ల నరేష్, అయితగోని వెంకటయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సెల్, ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పోతంగల్ లో భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కోటగిరి / పోతంగల్ జులై 23, (జర్నలిస్ట్ డైరీ) :**
పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ డీసీసీబీ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రోజున కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పోచారం తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. తండ్రి మార్గంలో నడుస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ప్రారంభం

**ఆధునిక పోలీసింగ్‌కు టెక్నాలజీ కీలకం**
**ప్రతి పోలీసు సిబ్బంది దశల వారీగా సాంకేతికంగా నైపుణ్యం**
**పోలీసు సేవల్లో సాంకేతికత వినియోగం పెంపే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం**
**జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్**




**మిడ్జిల్, జులై 23,(జర్నలిస్ట్ డైరీ) :**
తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కల్పించే లక్ష్యంతో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి విడత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించి పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ నుంచి అధికారులు, సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆధునిక పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం అత్యంత కీలకమని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పోలీసు శాఖలో వినియోగిస్తున్న అన్ని డిజిటల్ సేవలు, సాఫ్ట్‌వేర్‌లు, ఆన్‌లైన్ వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి పోలీసు స్టేషన్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా శిక్షణ పొంది తమ విధుల్లో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. శిక్షణలో పోలీస్ స్టేషన్ లలో వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ వ్యవస్థల వినియోగంపై ఐటీ సెల్ అధికారులు సమగ్రంగా శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి అందించనున్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లోని సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన, నైపుణ్యం సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ఈ శిక్షణలు నిర్వహించబడతాయి. దీంతో పోలీసింగ్‌లో సాంకేతికత వినియోగం మరింత సమర్థవంతంగా పెరిగి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవి మరియు ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# సూర్య బర్త్‌డే స్పెషల్..

## విశ్వనాథ్ అండ్ సన్స్ స్టైలిష్ పోస్టర్లు వైరల్!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది.ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలోని రెండో పాటను ఈ సాయంత్రం విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా విడుదల తర్వాత సూర్య మరోసారి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తారనే నమ్మకంతో అభిమానులు ఉన్నారు.



హాట్ హాట్ ఫోజులతో.. లిటిల్ హార్ట్స్ భామ

# రణ్‌వీర్ సింగ్ 'ప్రళయ్'లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ..


### -కొత్త జోడీపై పెరిగిన ఆసక్తి



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, ఎమోషన్స్ కలగలిపిన కథతో రూపొందుతున్న ఈ సినిమా గురించి వస్తున్న తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. Geographic Reference ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. తదుపరి షూటింగ్ షెడ్యూల్ కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రణ్‌వీర్ సింగ్ -- కళ్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్ నిజమైతే, ఇది దక్షిణాది -- బాలీవుడ్ కలయికలో మరో ఆసక్తికర జోడీగా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త జంట వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే అధికారిక ప్రకటనతో పాటు సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# ఆనంద్ దేవరకొండ-వైష్ణవి చైతన్య 'ఎపిక్' రిలీజ్ డేట్ ఫిక్స్..

### విజయ్ 'రణబలి' స్థానంలో రానుందా?




యువ హీరో ఆనంద్ దేవరకొండ, నటి వైష్ణవి చైతన్య మరోసారి జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఎపిక్‌పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇప్పటికే మంచి ఆదరణ ఉండటంతో, ఈ సినిమాపై ప్రారంభం నుంచే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ బజ్‌ను తీసుకొచ్చాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ఎపిక్ చిత్రాన్ని సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ రిలీజ్ డేట్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.ఆసక్తికర విషయం ఏమిటంటే... సెప్టెంబర్ 11 తేదీని మొదట విజయ్ దేవరకొండ నటిస్తున్న 'రణబలి' సినిమా కోసం అనుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ ఇంకా కొనసాగుతుండటంతో విడుదల వాయిదా పడినట్లు సమాచారం. దీంతో ఖాళీ అయిన ఆ రిలీజ్ స్లాట్‌ను ఎపిక్ వినియోగించుకోనున్నట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు హీరోల సినిమాలు ఒకే రిలీజ్ స్లాట్ చుట్టూ చర్చకు రావడం కూడా ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర అంశంగా మారింది. ఎపిక్ చిత్రానికి ప్రముఖ వెబ్ సిరీస్ 90'ం తో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఆదిత్య హసన్ దర్శకత్వం వహిస్తున్నారు. యువతను ఆకట్టుకునే హాస్యం, కాలేజ్ బ్యాక్‌డ్రాప్, ప్రేమకథతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం.వీశీజఱవం'90'ం'లో కనిపించిన సహజమైన కథనం, వినోదాన్ని ఈ చిత్రంలోనూ కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాలో శివాజీ, వాసుకి ఆనంద్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కుటుంబ ప్రేక్షకులను, యువతను ఆకట్టుకునే అంశాలతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నిర్మాతలు నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణ విలువల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిలీజ్ డేట్‌పై సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, చిత్రబృందం అధికారికంగా ప్రకటించిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది. అయితే సెప్టెంబర్ 11 రిలీజ్ ఖరారైతే, ఈ ఏడాది యూత్ ఆడియన్స్ ఎక్కువగా ఎదురుచూస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్లలో ఎపిక్ ఒకటిగా నిలవడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోను

### బోల్డ్ సీన్స్‌పై కాజల్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు.సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందుకే ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల 'టాక్సిక్' సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హీరోయిన్లు బోల్డ్ సీన్స్ చేయడంపై జరుగుతున్న చర్చల మధ్య కాజల్ తన వ్యక్తిగత విలువలను మరోసారి స్పష్టం చేయడంతో నెటిజన్లు ఆమె అభిప్రాయాలపై భిన్నంగా స్పందిస్తున్నారు. కాజల్ ప్రధాన పాత్రలో నటించిన 'ది ఇండియా స్టోరీ' జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుండగా, తెలుగులో ఆమె ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న NBK111 చిత్రంలో కథానాయికగా నటిస్తున్నారు. దీంతో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు కాజల్ సిద్ధమవుతున్నారు

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465